నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 27, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

## శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్లు గల ఛాయా సోమేశ్వర ఆలయం, పచ్చల సోమేశ్వరాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారు జామునుండే ఆలయాలకు పోటెత్తారు పూజారులు మహాదేవునికి ఉదయం 3 గంటల నుండి అభిషేకాలు నిర్వహించారు. పచ్చల సోమేశ్వరాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక పూజలు చేశారు. నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్లు సైదిరెడ్డి బుర్రి శ్రీనివాసరెడ్డిలు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమశివుని కరుణా కటాక్ష వీక్షణాలు నల్లగొండ ప్రజలపై ప్రసరించి ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగి ఉండాలని కోరుకున్నట్లు స్పష్టం చేశారు ఛాయా సోమేశ్వరాలయం పచ్చల సోమేశ్వరాలయం చారిత్రాత్మకమైన అతి పురాతమైన ఈ ఆలయాల వైశిష్టాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం మరింత అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించాలని కోరారు మహాదేవుని దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి ఔషౌకార్యాలు కలగకుండా ఆలయ అధికారులు పోలీసులు పట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో , మునంపల్లి రోడ్‌లో గల అన్నారం గుట్టపై వెలసిన శివాలయాలకు భక్తులు పోటెత్తారు, భక్తులు క్యూలైన్లు పాటిస్తూ ఆ దేవదేవుని దర్శనం చేసుకున్నారు చేసుకున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌కి సర్వం సిద్ధం

## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో కలిసి సందర్శించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాటులను పర్యవేక్షించి పోలింగ్‌కు నియమించిన సిబ్బందితో మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ నెల 27న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని, నల్గొండ జిల్లాతో పాటు తక్కిన 11 జిల్లాల ఎన్నికల అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలలో 752 మంది సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నామని, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్, సెక్టోరల్ ఆఫీసర్ చొప్పున నియమించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో కూడిన బృందాలను పోలింగ్ కేంద్రాల్లో నియమించి నట్లు ఆమె వెల్లడించారు. సిబ్బంది అందరికీ రెండు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని, వీటితోపాటు, ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స, మందులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రాధాన్యత ఓటు పై అవగాహన కల్పించామని తెలిపారు. ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూయించి ఓటు వేయవచ్చని చెప్పారు. ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది పోటీలో ఉన్నారని చెప్పారు. నల్గొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆమె వివరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 5 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, ఈ కేంద్రాల పై మరింత దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. 13 రూటులను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యమైన పోలింగ్ లొకేషన్లో స్ట్రైకింగ్ ఫోర్స్‌తో పాటు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు పెట్టడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యే లా ఏర్పాటు చేశామన్నారు. రూట్ మొబైల్ ఆర్మ్ పార్టీలను నియమించామని, ఇతర జిల్లాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని, అలాగే ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తో పాటు, ఏఆర్ పోలీసులను ఏర్పాటు చేశామని, మొత్తం 618 మంది పోలీసుల సేవలను ఎమ్మెల్సీ ఎన్నికలలో వినియోగించుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్ఓ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో వేంచేసియున శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు బుధవారం మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదురోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బండి...కేంద్ర మంత్రివి గల్లి లీడర్‌గా మాట్లాడకు

8లో

- మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్

# నేడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎనిమిది వేల 331 మంది ఓటర్లు








**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో 124 నుంచి 140 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా 638 మంది పురుషులు 346 మహిళలు మొత్తము 984 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 141 నుంచి 163 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా 17.0.2 పురుషులు, 962 మహిళలు ఉండగా నల్గొండ జిల్లాలో 33 మండలాల్లో 164 నుండి 200 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 2017 మంది పురుషులు1866 మహిళలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో 8331 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయనున్నట్లు సమాచారం. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఇప్పటికే ఎన్నికల సామాగ్రిని బుధవారం మధ్యాహ్నం నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించి పోలింగ్ కు నియమించిన అధికారులతో మాట్లాడారు. ఎన్నికలు ఈనెల 27 గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో అబ్జర్వర్, సెక్టోరల్ ఆఫీసర్ చొప్పున నియమించినట్లు తెలుస్తుంది. ఈ ఓటింగ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో కూడిన బృందాలను పోలింగ్ కేంద్రాలలో నియమించినట్లు సమాచారం. ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూయించి ఓటు వేయవచ్చునని తెలుస్తుంది. ఇదే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 19 మంది పోటీలో ఉన్నారని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు 618 మంది పోలీసుల సేవలను వినియోగించుకోనున్నారు.

సూర్య
27-02-2025 గురువారం

# స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం





భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు, మానేపల్లి గోపికృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు గావించి వేద ఆశీర్వాదములతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# గ్రామపంచాయతీకి ఎల్ఈడి బల్బుల పంపిణీ



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలోని పలు వీధులలో వీధిలైట్లు లేకపోవడంతో అంధకారంలో వీధులు ఉండటాన్ని గ్రామానికి చెందిన బానోతు చంటినాయక్ గ్రామపంచాయతీ సిబ్బందికి 30 ఎల్ఈడి బల్బులను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎల్ఈడి బల్బులను బహుకరించిన చంటినాయక్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో జింకల శ్రీనివాస్, కుక్కడపు ఉషి బాబు, తుఖ్లూరి వీరస్వామి, మర్రి సైదులు, ఉద్దగిరి లక్ష్మీనారాయణ, వీరస్వామి,జీపీ సిబ్బంది అరబండి నవీన్, చంటి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనను అలర్చుకోవాలి

## – కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సోమప్ప సోమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి,పెండెం సైదులు, ఈవో మృత్యుంజయశాస్త్రి,ఆలయ అర్చకులు ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బస్వాపురం ప్రాజెక్టు తక్షణం రూ.300 కోట్లు కేటాయించాలి

## వడపర్తి కత్వలోకి ప్రాజెక్టు నుండి నీళ్లను అందించడానికి కాల్వకు 6 కోట్లు కేటాయించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వము బస్వాపురం రిజర్వాయర్‌కు తక్షణం 300 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వ వరకు కాల్వను పూర్తి చేయడానికి 6 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి పరిధిలోని వాగు చెరువును, చోక్ల తండా దగ్గర నిర్మాణం అవుతున్న కాలువను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంకు 300 కోట్ల రూపాయలు కేటాయించి విడుదల చేస్తే నిర్వాసితులుకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించడానికి, ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యుడు, జిల్లా మంత్రి, నీటిపారుదల శాఖమంత్రి బాధ్యత తీసుకొని వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి విడుదల చేయాలని కోరారు. భువనగిరి మండల పరిధిలోని అత్యంత కీలకమైన వడపర్తి కత్వను నింపితే భువనగిరి, బీబీనగర్ చెరువులు నింపడంవల్ల వాటి ఆధారంగా పదుల సంఖ్యల గ్రామాలలోని చెరువులు నిండుతాయని వందలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం చౌకులతండ నుండి వడపర్తి కత్వ వరకు కాల్వ తీయడానికి ప్రతిపాదన ఉన్నదని ఈ కాల్వ నిర్మాణానికి కేవలం 6 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి కావడానికి అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వము ఈ 6



కోట్ల రూపాయలను కేటాయించి విడుదల చేసి కాలువను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రాజెక్టు పూర్తి కోసం, కాలువల నిర్మాణం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి పాండాల ఆంజనే యులు, నాయకులు తెల్జూరి మాణిక్యం, రైతులు ఎర్ర మహేష్, మేడబోయిన బాలయ్య, ముత్తయ్య, పెద్దగోల్ల సుదర్శన్, బాలయ్య, జిన్నా రామచంద్రం, శ్రీను పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

## పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన

## ఎన్నికలకు అంతా సిద్ధం.. కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సూర్యాపేట జిల్లా సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ బుధవారం సందర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిఓ, ఏపిఓ, ఓపిఓలతో కూడిన బృందాలన్ని హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు




పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు పిఓ, ఏపిఓ, ఇద్దరు ఓపిఓలతో పాటు అదనపు సిబ్బందిని నియమించామని వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్, పోలింగ్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేవాలయానికి లైట్లు బహుకరించిన ఎలుక సైదులు దంపతులు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని నాగులపహాడ్‌లో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో లైటింగ్ కొరకు పదివేల రూపాయలతో కూడిన ఎల్ఈడి లైట్లను నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఎలుక సైదులు మమత దంపతులు ఆలయ, ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ఎలుక సైదులు మమత దంపతులు మాట్లాడుతూ నాగులపహాడ్ శివాలయానికి ఎల్ఈడి లైట్లు బహుకరించే అవకాశం రావడం మాకు ఎంతో పుణ్యఫలమని శ్రీత్రికుంటేశ్వర దేవతమూర్తుల ఆశీర్వాదాలు మాపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు జానకి రాములు గౌడ్, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, బూర్గు అంజయ్య, సంకరమద్ది దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగారం ముత్యాలమ్మ గుడిలో దొంగతనం..?

## – పలు చోట్ల వరుస దొంగతనాలు

## – భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగా రం గ్రామంలో ముత్యాలమ్మ గుడిలో దుండగులు గంటను దొంగలించిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ ఆరాధ్య దైవం అయిన ముత్యాలమ్మ గుడిలో ఇటీవల ఓ భక్తుడు గంటను ప్రధానం చేశారు. అట్టి గంటను మరియు అమ్మవారి మెడలో ఉన్న పుస్తెల తాడును దుండగులు ఎత్తుకెళ్లారు. అదే విధంగా గ్రామంలోని ప్రాథమిక కొన్నత పాఠశాలలో ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక వసతులు కల్పించిన డోర్లు కూడా దొంగతనం చేశారు. ఈ విధంగా వరుస దొంగతనాలతో జరుగుతున్న ఘటనపై గ్రామ ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని దొంగ తనాల ఘటనపై పరివేక్షించి దొంగలను పట్టుకొని శిక్షించాలని కోరుతున్నారు.

# కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు మృతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో రఘు కుటుంబ సభ్యులు రోద నలు మిన్నంటాయి. నియోజకవర్గం వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలలో విషాదఛా యలు అలుము కున్నాయి. ఎలక్ట్రాన్ మీడియా సంఘానికి సేవ చేస్తూనే, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, విద్యార్థుల మేదాశక్తిని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్‌లు క్విజ్ పోటీలు, సమాజాన్ని జాగృతపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. రఘు పార్థివ దేహానికి, సూర్యాపేట పట్టణ డి.ఎస్.పి రవి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రనేని వెంకటరత్నం బాబు, ఎమ్మెస్ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద రమేష్, నాయకులు అధికారులు జర్నలిస్టులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# మహా కుంభమేళాలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అతి పవిత్రమైన, అతి బలమైన. బహుళ త్రయో దశి, మహా శివరాత్రి రాత్రి సందర్భంగా ప్రయగ్రాజ్‌లో జరుగుతున్న మహకుంభ మేల కార్యక్రమంలో భందువులతో కలసి పాల్గొన్న యాదగిరిగుట్ట ఫస్ట్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్. యాదగిరిగుట్ట చరిత్రలో ఒకటవ సారి జరిగిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి విమాన గోపుర మహా కుంభ సంప్రోక్షణ చూసుకోని అనంతరం 144సంవత్సరాలకు ఒకసారి ఉత్తర్ ప్రదేశ్ లో జరిగే మహా కుంభమేళలో పాల్గొన్న చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్ వీరితో పాటు పాల్గొన్న కుటుంబసభ్యులు సునీల్ గౌడ్,రవి గౌడ్, చంద్రకాంత్ గౌడ్, సాయి గౌడ్, మురళీ గౌడ్, ఆకాష్ గౌడ్,కౌశిక్ గౌడ్, వినెయ్ గౌడ్ ఉన్నారు.



# ఈశ్వర తత్వం మహా మహిమాన్వితం







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈశ్వర తత్వం మహా మహిమాన్వితం అని అన్నారు మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఒక్కరు నియమ నిష్ఠలతో స్వామివారిని అర్థించా లని (ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యాదగిరిగుట్ట) బ్రహ్మకుమారి నాగలక్ష్మి అన్నారు. ముందుగా శివరాత్రి సందర్భంగా శివ పతాక జెండా ఆవిష్కరణ చేశారు. బ్రహ్మకుమారి నాగలక్ష్మి మాట్లాడుతూ సృష్టి స్థితి లయ అంశాలలో ఈశ్వరుడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. ఈశ్వర తత్వంతో మనం జీవితంలో ఎన్నో సత్యాలను తెలుసుకోగలమని ఉద్బోధించారు. ఈశ్వరుడు యొక్క ఆవిర్భావం సందర్భంగా ఆయనను స్మరిస్తూ, ఆయన నామస్మరణలో మునిగి తేలా లని కోరారు. ఈశ్వరుని పూర్తిగా నమ్మి ఆయనను ఆరాధిస్తే మనకు జీవితం యొక్క తత్వం బోధపడుతుందన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు నియమ నిష్టలతో జరుపుకోవాలని కోరారు. మహాశివుడు సృష్టిని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంలో ఆయన అనుసరించే విధానం చాలా గొప్పదని అన్నారు. ఆత్మ పరమాత్మ అనే అంశంపై ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా పరిశీలన చేసుకోవాలని కోరారు. శివుడు యొక్క నామస్మరణలో ప్రతినిత్యం ప్రతిరోజు మునిగి తేలాలని అన్నారు. శివతత్వం బోధపడితే ఇక ఆ జీవుడికి తిరుగులేదని అన్నారు. ప్రతి జీవి శివుడి తత్వాన్ని అర్థం చేసుకొని ఆయన నామస్మరణలో ప్రతినిత్యం గడుపుతూ ముందుకు సాగితే ఇక జీవితానికి ధన్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసిన పుప్పాల నరసింహ మదర్ డైరీ డైరెక్టర్ (మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు), టీటీడీ లోకల్ అడ్వైజరి బోర్డు మాజీ మెంబర్ ఒడ్లోజు వెంకటేష్, ఓంశాంతి సభ్యులు జానకిరామ్, నరహరి, వెంకట్ రెడ్డి, సతీష్, బడుగు మల్లేష్, రాజ్యలక్ష్మి, శాంత, నీరజ, శోభ తదితరులు ఉన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. ”ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు” అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి.

# దైవదర్శనం చేసుకున్న జిల్లా ఎస్పీ

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ ః మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ కుటుంబ సమేతంగా పిల్లలమర్రి శివాలయం నందు దైవదర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ఉత్సవాలను అందంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి వారు ఎస్పీ కుటుంబానికి దేవాలయం చిత్రపటం జ్ఞాపికను బహుకరించారు. అనంతరం దేవాలయం వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించి భక్తుల సౌకర్యార్థం పని చేయాలని సూచించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజల రక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రముఖ శివాలయాలు, ఇతర దేవాలయాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు







కోదాడ, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రిని పురస్కరించుకొని బుధవారం శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి. కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేం ద్రస్వామి దేవాలయం, కోదండ రామాలయంలో గల శివాలయం, బాలాజీ నగర్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున పాల్గొని పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో భక్తులు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామి వారి దర్శనభాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**కాపుగల్లులో**

మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా కాపుగల్లు గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామిని కొండలమ్మ చెరువు ప్రక్కన గల వీరబ్రమేంద్ర స్వామిని, తధానంతరం శ్రీ నాగ మల్లేశ్వర స్వామిల వద్ద మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నంబూరి లక్ష్మయ్య, మీగడ లింగయ్య, లెక్కల శ్రీనివాసరావు, నంబూరి బాలకృష్ణ, గోండెబోయిన వీరబాబు, పగిళ్ల రోషయ్య, రవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**మేళ్లచెర్వు :** మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుండే భక్తులు దేవాలయానికి పెద్ద ఎత్తున క్యూలైన్‌లో వేచి ఉన్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎద్దుల పందేముల పోటీలను కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, పోశం నర్సిరెడ్డి, ఎద్దుల పందేముల పోటీల నిర్వాహకులు కొట్టె సైదేశ్వరరావు,ముడెం వెంకటరెడ్డి,ఏసిరెడ్డి వీరారెడ్డి, వేడిపాల శంకర్‌రెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, అప్పారావు, కందుల సురేష్,బోగాల కొండారెడ్డి పాల్గొన్నారు.



**భువనగిరి :** వాసవి క్లబ్ బోనగిరి వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన



పండుగ సందర్భంగా 15 దేవాలయాలలో ఖర్జూర ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. మజ్జిగ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్, కుక్కటపు వెంకటేశ్వర్లు, సోమచంద్రగుప్తా ఇట్టి కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం చైర్మన్ కొల్లూరు రాజు, నాగరాజు పంతులు, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్త, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** చామ్లెట్ గ్రామంలో ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో












మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహా శివుడికి ఎంత ఇష్టమైన రోజు మహాశివరాత్రి అందుకే భక్తుల ఆరోజు అంతా శివ నామాన్ని స్మరిస్తూ రాత్రంతా జాగారం చేస్తారు భోలా శంకరుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఉపన్యాసం ఉండి ఆలయ ప్రాంగణంలో శివలింగానికి గ్రామస్తులు అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో, శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కళ్యాణ అనంతరం గ్రామ ప్రజలు తీర్థప్రదాయ స్థానాలు పంపిణీ చేశారు. శివపార్వతులను గ్రామంలోని వీధి వీధి గడపగడపకు స్వామి వారిని ఊరేగింపు చేశారు. గ్రామ ప్రజలు నీళ్లు కొబ్బరికాయ అగరబత్తితో స్వామివారికి స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో జాగారం నా భక్తులకు శ్రీకృష్ణ ఆర్కెస్ట్రా బృందం భక్తి కీర్తనలతో భక్తులను అలరించారు

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. పోలింగ్ ఈరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం రాయిగిరిలో విద్యా జ్యోతి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని తీసుకొని, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు. ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలు : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 17 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని" అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు మొత్తం ఓటర్లు: 984, సిబ్బంది సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటు: తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు, సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు. ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో లిఫ్టుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట

## - రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో నియోజకవర్గంలోని లిఫ్టుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా మునగాల మండల కేంద్రం లోని చెరువుగట్టు శివాలయంలో పార్వతి గంగాధర స్వామి కళ్యాణోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు, అనంతరం అన్నప్రసాద వితరణ చేసిన దేవాలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు వాసా శ్రీనివాస రావు, పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి, కిషోర్ శాస్త్రి, రుద్ర యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

**మోతే :** మోతే మండలం కూడలి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శ్రీ





సంఘమేశ్వర శివాలయంలో గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్తమ్ పద్మావతీ యువసేన పేరు మీద తోగాటి వేలాద్రి సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూక్య వీర, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి







ఆలయంతో పాటు, మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, పెదనెమిల గ్రామంలోని శ్రీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి, యడవెల్లి, మిర్యాల, బికుమళ్ల, చిల్పకుంట్ల, లింగం పల్లి, మాచినపల్లి, దిర్శన పల్లి గ్రామాలలోని శ్రీ శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి ఆలయాలు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. భక్తజనులు మహాశివరాత్రిని పురస్కరించుకొని వేకువ జాముననే మేల్కొని మంగళ స్నానాలను ఆచరించి దేవాలయాలకు చేరుకొని ఆ పరమశివునికి ప్రత్యేక పూజలైన కుంకుమార్చన, పుష్పార్చన, పాలాభిషేకాలు, పెరుగాభిషేకాలు, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు బిల్వ, మారేడు దళాలతో పరమశివుని పూజించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస, జాగాహరన దీక్షలను ప్రారంభించారు. బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని దానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను, భక్తుల దర్శనార్థం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్లు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.


**యాదగిరి కొండ :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి దేవస్థానం



అయిన అనుబంధాలమైన శివాలయంలో అత్యంత వైభవముగా శ్రీ మహా శివరాత్రి ఉత్సవములు నిర్వహించబడుచున్నవి. ఉదయము బుధవారము శివాలయంలో నిత్య హవనములు, శివ పంచాక్షరి జపములు, నందీశ్వర పారాయణములు, పంచ సూక్త పఠనములు, మూలమంత్ర జపములు, వివిధ పారాయణములు పారాయినీకులచే గావించిరి. అనంతరము అభిషేకములు నిర్వహించినారు. ఈ వేడుకొలను యజ్ఞ బ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, పారాయనీకులు, పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమములో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్య నిర్వహణ అధికారి, సహాయకారి నిర్వహణాధికారులు, పర్యవేక్షకుడు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. బుధవారం సాయంకాలము నిత్య పారాయణములు అనంతరము శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకము నిర్వహించబడినది. ఈ వేడుకలు ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోని బుధవారం





మహా శివరాత్రి పురస్కరించుకొని వీరభద్ర స్వామి ఆలయంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివయ్యకు అభిషేకం చేసి అనంతరం వీరభద్ర స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం పలు కొలనుపాక, రాజాపేట శివాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్ర ప్రజలు, ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని శివయ్యను వేడుకున్నారు.

**రాజపేట :** మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణంతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తెల్లవారు జాము నుంచే భక్తులు, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, కేదారి గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్ నేత,బల్ల మహేష్ నేత పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలో బూరుగడ్డ గ్రామంలో శ్రీ నల్లకట్ట సంతాన



కామేశ్వరీ సమేత శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్‌లు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిమట సోమలింగం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించయారు. కార్యక్రమంలో యరగాని గురవయ్య,దొంగరి సత్యనారాయణ, నరసింహారావు, అంజయ్య, హనుమంతరావు, కృష్ణప్రసాద్, లింగయ్య, నరసింహారావు, సైదులు, భక్తులు పాల్గొన్నారు.

**కనగల్ :** మండలంలోని పొనుగోడు గ్రామంలో జక్కన్న గుంటపై కొలువైన



శివాలయంలో శివపార్వతుల కళ్యాణంను బుధవారం ఘనంగా నిర్వహించారు.వేద మంత్రోత్సవాల నుడుమ కళ్యాణ వేడుకలను జరిపారు.కళ్యాణంకు వడి బియ్యం, పట్టువస్త్రాలను ఆలయ చైర్మన్ డాక్టర్ కొంక నాగభూషన్ అందజేసారు.భక్తులు కళ్యాణ తంతును కనులార వీక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం, పులిహోరను భక్తులకు అందజేసారు.కళ్యాణ వేడుకలో పాల్గోన్న భక్తులు దేవుని కళ్యాణంకు కట్నకాణుకలను అందజేసారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మెరుగు శివయ్య,పులకరం క్షేత్రయ్య,మాజీ ఎంపీటీసీలు కోంక వెంకటేశం, పర్సనబోయిన రాజీవ్,మాజీ పీఎసీఎస్ చైర్మన్ పులకరం రామకృష్ణ,పులకరం బిక్షం, గంట సత్యనారయణ, జోగు సురేందర్,మండలి వినోద్ పాల్గోన్నారు.

**పెన్‌పహాడ్ :** మండలంలోని శివాలయాలన్ని బుధవారం మహాశివరాత్రి సందర్భంగా





శివనామస్మరణతో మార్మోగాయి. మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని కాకతీయుల నాటి శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయంలో, అనంతారం, పెన్‌పహాడ్ శంభులింగేశ్వర ఆలయాలు, లింగాల గ్రామంలో పార్వతి సమేత భక్తంజనేయ, నారాయణగూడెం గ్రామంలో కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ భక్తాంజనేయ ఆలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. నాగులపహాడ్ శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వర ఆలయం పురాతన ఆలయం కావడం, కోరిన కోర్కెలు వెంటనే తీర్చే పేరు ఉండడంతో ఎన్నడూ లేనివిధంగా పక్క జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దర్శనానికి అధిక సమయం పట్టింది. కాగా నాగులపహాడ్ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటి అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనానికి విచ్చేసిన ముఖ్యులను, ప్రముఖులను ఉత్సవ కమిటి చైర్మన్ పోగుల జానయ్య గౌడ్ గౌరవ అధ్యక్షులు కొండ జానకిరాములు, ఒగ్గు దేవయ్య, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటి సభ్యులు సన్మానించారు. రాత్రి అన్ని ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అభినందనీయం

## ▶▶ కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ సహకారంతో 4 సిసి కెమెరాల ఏర్పాటు

## ▶▶ సిసి కెమెరాలను ప్రారంభించి గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించిన కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): శాంతిభ్రదల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖకు ప్రజలందరి సహకారం అభినంధణీయమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. దొంగతనాల నివారణ, ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు అహర్నిషలు చేస్తున్న కృషి చేస్తూ ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, షాపులు, వర్తక, వాణిజ్యకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్న పోలీసుశాఖ పిలుపుకు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు సహకారం అందించడం ప్రశంసణీయమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాండగూడెం గోవర్ధన్‌గౌడ్ ఆర్థిక సహకారంతో స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన 4 సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ ఎస్.ఐ, పోలీసులతో కలిసి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ★జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన...అందెల

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాదర్గుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ హాజరై, బిజెపి శ్రేణులు అందరికీ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందెల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ శిశుమందిర్లలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్ ల చెక్కులను అందించారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజులలో ఏదో ఒకరకంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్



కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి ,రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ ,నంద ,ఆడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు. హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి, రాత్రి 8 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి పూజలు

## ★ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి గర్భగుడిలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయకమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## ▶▶ కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు

## ▶▶ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

## ▶▶ రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాచకొండలోని హజ్రత్ గాలిఫ్ దర్గాలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం మల్‌రెడ్డికి ఉందన్నారు. కావునా ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల బాషా, ఎండీ రహీం షరీఫ్, బైకని నరేందర్ యాదవ్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ★ మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ శివాలయంలో బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన కాశిబుగ్గ శివాలయంలోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన బాలాపూర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి కి బుధవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ జానీ భాష, ఆలయ కమిటీ అధ్యక్షులు సిలివేరి సాంబశివ, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన ఉస్మానియా వీసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం ఈ ఏడాది సర్ సివి రామన్ ఎక్సెలెన్సీ అవార్డు - 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధాలు పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈనెల 28, శుక్రవారం ఈ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ప్రొ. కుమార్ మొలుగూరమ్, వైస్-ఛాన్సలర్, సివిల్ ఇంజనీరింగ్‌లో అత్యంత గౌరవనీయమైన విద్యావేత్త మరియు పరిశోధకుడు, అతని వృత్తి జీవితం 29 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి. విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నుండి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడని చెప్పారు. అంతర్జాతీయ మరియు జాతీయ జర్నల్‌లు మరియు కాన్ఫరెన్స్‌లలో ప్రచురించబడిన 100 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలను సైతం రచించారనీ అన్నారు. 90 కంటే ఎక్కువ ఎం ఇ డిజర్టేషన్‌లు మరియు అనేక పీహెచ్డీ థీసిస్‌లకు పర్యవేక్షణ వహించినట్లు తెలిపారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి "ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు", ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి "ఇయర్ ఆఫ్ 2018 ఇంజనీర్" అవార్డు మరియు 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు గుర్తు చేశారు. 2019 మరియు 2020 సంవత్సరాలకు టి ఎస్ - పి జి సెట్ కన్వీనర్, ఓయూ లో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, సివిల్ ఇంజనీరింగ్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ మరియు ఓయూ సి ఇ లో మూల్యాంకనం మరియు మౌలిక సదుపాయాల డైరెక్టర్, ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి, వైస్-ప్రిన్సిపాల్, యు సి ఇ , ఓ యు మరియు అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పరిపాలనా పాత్రలను నిర్వహించారు. విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలతో పాటు ప్రక్రియలను ఆధునీకరించడానికి పరీక్షల విభాగంలో అనేక డిజిటల్ సంస్కరణలను ప్రారంభించాడు. 2018 నుండి 2021 వరకు ప్రతిష్టాత్మక యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్‌గా పని చేసినట్లు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం శతాబ్ది వారసత్వానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా తెలంగాణ ప్రభుత్వం అతన్ని నియమించింది.

అతను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రవాణా ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు.ప్రొ. కుమార్ యొక్క అంతర్జాతీయ అనుభవంలో వివిధ ప్రపంచ నగరాల్లో (20 నగరాలు మరియు 15 దేశాలు) పరిశోధనను సమర్పించడం మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ముఖ్యోపన్యాసాలు మరియు సెషన్ చైర్‌లను అందించడం జరిగాయన్నారు . అతను 2022 నుండి 2024 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్‌గా అత్యున్నత విద్యా స్థానాన్ని కూడా కలిగి ఉన్నాడన్నారు. 2024 అక్టోబర్ 19న ఉస్మానియా విశ్వవిద్యాలయం 26వ వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సంవత్సరాల్లో తన మాతృసంస్థను కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనకు లోతైన నిబద్ధత ఉన్న వ్యక్తిగా ఆయనను కొనియాడారు.

# రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్‌గా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ - కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు 10కోట్ల విరాళాం






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ క్యాన్సర్ పై పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ పరిశోధన విభాగమైన ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్‌ను భారీ ఎత్తున విస్తరిస్తూ అత్యాధునిక పరిశోధనా పరికరాలను సమకూర్చుకోవాలని నిర్ణయించింది. ఇలా పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించిన సంస్థ నిర్ణయానికి ఊతమిస్తూ డా. రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణి ప్రసాద్ దంపతులు 10 కోట్ల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ నిధులతో హాస్పిటల్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశోధనా విభాగాన్ని అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరములు కొనుగోలు, పరిశోధనల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, పరిశోధనలను చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సరికొత్త పరిశోధనాశాలను కళ్యాణి ప్రసాద్ పరిశోధనాలయంగా పేరు పెట్టనున్నారు. దాతలకు స్వాగతం పలుకుతూ డా. కె కృష్ణయ్య, సీఈఓ , మాట్లాడుతూ హాస్పిటల్ చేస్తున్న సేవలను, 25 సంవత్సరములుగా సాగుతున్న సంస్థ ప్రయాణాన్ని వివరించారు. అలానే చికిత్స తో పాటూ పరిశోధనలకు మొదటి నుండి హాస్పిటల్ పెద్ద పీట వేస్తోందని అయితే నిధుల కొరత కారణంగా కొంత ఆలస్యమైనా ప్రస్థుతం దాతల ద్వారా అందిన సహాయంతో దీనిని వేగవంతం చేస్తామని అన్నారు. అనంతరం నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, మాట్లాడుతూ ముందుగా సభికులకు, రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థను స్థాపించే సమయంలో పేదలకు అందుబాటైన ధరలలో ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందించాలనేది మొదటి లక్ష్యమైతే క్యాన్సర్ పై పరిశోధనలు చేయడం ద్వారా వ్యాధిని నిరోధించడంతో పాటూ భారత దేశ అవసరాలకు అనుగుణంగా వ్యాధి కారకాలపై పరిశోధనలు చేయాలనేది మరో లక్ష్యంగా చేర్చడం జరిగిందని చెప్పారు. సాధారణంగా రోగులు లేదా చిన్న పిల్లల చికిత్స కోసం విరాళాలు అందిస్తుంటారని అయితే డా. ప్రసాద్ గారు సైన్స్ పరిశోధనలకు విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. శివరాత్రి పర్వదినాన ఇంతటి మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టడం శుబదాయకమన్నరు. కళ్యాణి ప్రసాద్ క్యాన్సర్ పై పోరాడి విజయాన్ని సాధించిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించారు. ఇలా అందించిన విరాళంలో ప్రతి పైసాను సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర ప్రసాద్ ను ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్ లో బోర్డు మెంబర్ గా చేరాలని అహ్వానించారు. డా. ప్రసాద్ దంపతులు అందించిన విరాళం భవిష్యత్తులో సైన్సు పరిశోధన కోసం విరాళాలు అందించేందుకు మరింత మంది దాతలకు స్ఫూర్తినిస్తున్నందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

## వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్స్,సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు.

ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళ్లు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు.

'స్త్రీవాద అభ్యాసంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమనికలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాలపై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను ప్రస్తావిస్తారు.ఢాక్టర్ జోజ్ ఢేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించి, కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు.గొప్ప చర్చలు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థవంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశాలలో హైదరాబాద్, ఢిల్లీ,మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవిద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక, ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రధానం చేస్తారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు - మహిళా వ్యాపారవేత్తలకు వినూత్న వేదిక




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (WISE) 2025 ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు.ఈవెంట్‌లో బీ2బీ ఎక్స్‌పో, ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు ఉంటాయి. %మీవీజు% మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గ్లోబల్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. నౌకాదళం, రైల్వేలు, అపోలో హాస్పిటల్స్, ఎన్ఎండీసీ వంటి 40కి పైగా కార్పొరేట్ కంపెనీల ప్రొక్యూర్మెంట్ టీమ్స్ ఇందులో పాల్గొననున్నాయి.ఈ సదస్సులో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 108 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు 'శక్తి' అవార్డులు అందజేయనున్నారు. సంస్థాపక డైరెక్టర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఇది మహిళా వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్, వ్యాపార విస్తరణ కోసం ఒక గొప్ప వేదిక అవుతుందన్నారు.

# ఆది దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్ జి రామన్ గౌడ్ లు హిమాయత్ నగర్ డివిజన్లోని అన్ని శివాలయాలను దర్శించుకున్నారు. శివనామ స్మరణ చేస్తూ భక్తులతో కలిసి శివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విటల్వాడీలోని శివాలయంలో భక్తులకు ఫలహారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కోటి సూర్యుల శక్తి సమానుడు ముక్కంటి అన్నారు. ఆది దేవుడు శివుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్ ,సందీప్ ,హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# బండి...కేంద్ర మంత్రివి గల్లి లీడర్‌గా మాట్లాడకు

### - మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ఇండియా పాకిస్తాన్ ఎన్నికలుగా పోల్చి మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖబర్దార్ అని యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ హెచ్చరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే రాష్ట్రంలో తిరగలేవు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతున్న దిగజారుడు మాటలు సరికావు అని, రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతు ముందుకుసాగుతున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కేంద్ర బిజెపి పార్టీ పెద్దల మెప్పు కోసం ఇలా దిగజారుడు మాటలు సరికావని అన్నారు. గతంలో గుట్కా కేసులో దొరికిన దొంగ అని అన్నారు. ప్రశాంతంగా జీవిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెట్టాలని చూస్తున్న బండి సంజయ్ జర జాగ్రత్త. కిందిస్థాయి నుండి ఎదిగిన బండి సంజయ్, నేడు మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకోవాలని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి టికెట్ కోసం తాను ఇచ్చిన డబ్బులపై చేసిన ఆరోపణలపై మాట్లాడాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలో రెండు జాతీయ పార్టీలను దాయాది దేశాలుగా పోల్చి మాట్లాడిన బండి సంజయను కేంద్ర సహాయ మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ఇండియా పాకిస్థాన్‌లతో పోలుస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ నీకూ ఇది సీగు చేటు, కేంద్ర మంత్రి హెూదాలో ఉండి చిల్లరగా మాట్లాడడం చూస్తే నువ్వు ఒక్క గల్లి లీడర్‌గా వ్యవహరిస్తున్నవ్ అని ప్రజలకు అర్థం అవ్తున్న విషయం మర్చిపోకు, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు పార్టీలకు మధ్య ఉన్న పోటీని దేశాలకు మధ్య పోల్చి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ఈ రాష్ట్రాన్ని మతం పేరుతో మతాల మధ్య చిచ్చు పెట్టి గెలువాలి అనుకుంటే అది సరైన మార్గం కాదు అని అన్నారు.

# తైక్వాండో బెల్ట్‌ల ప్రదానోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో సౌఫిట్ స్పోర్ట్స్ స్టుడియోలో తైక్వాండో బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఎగ్జామినర్‌గా కోటి మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధరకాల పంచేస్, కిక్స్, బ్లాక్స్, సెల్ఫ్ డిఫెన్స్, ఫైట్స్, పూమేసే అన్నీ ప్రదర్శనలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ముఖ్య అతిది డాక్టర్ రవికుమార్ డాక్టర్ షాలిని చేతుల మీదుగా బెల్ట్‌లు ప్రదానం చేశారు.డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్ కోసం తైక్వాండో నేర్చుకోవడం చాలా అవసరం అందుకే ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకొని చిన్నతనం నుండే ఆరోగ్యంపై శ్రద్ధ ఉండాలని కోరారు. బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు కుష్యంత్ మురళీ, వైష్ణవి, మురారీ, గౌతంసాయి భవ్యశ్రీ, సాత్విక్, మణికంఠలను అభినందించారు.

# సాగునీటి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని పలు గ్రామాల రైతులకు సాగునీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అమలు చేయుటకు, మండల పరిధిలోని బస్వపురం నుండి వచ్చే కాల్వను భువనగిరి బైపాస్ రోడ్ దీప్తి హెూటల్ వద్ద రైతులతో కలిసి పరిశీలించినారు గచ్చు బాయి చెరువు నింపుట, బైపాస్ రోడ్డు కాల్వ హైవే కటింగ్ పని ఆలస్యం అవుతున్న కారణంగా భువనగిరి మండల గ్రామాల రైతులకు ఏవిదంగా సాగు నీరు అందించాలనే దానిపై అధికారులతో మాట్లాడినారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. కాల్వపనులను త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించినారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### - ప్రముఖ పారిశ్రామికవేత్త వంగాల కిరణ్ కుమార్ గౌడ్

### - ఊకొండిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### - కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీశ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం

### - శివనామ స్వరంతో మార్మోగిన దేవాలయం - స్వచ్ఛందంగా విరాళాలు అందజేస్తున్న దాతలు





మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగాల కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ఉకోండి గ్రామంలో శ్రీశ్రీ శంబులింగేశ్వర స్వామీ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన మహాశివరాత్రి రోజున భగవంతుడు శివశంకరుడు మన జీవితాలలో శాంతి, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని కోరారు. ఈ దివ్యమైన రోజు, ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, సమృద్ధిని కలిగించాలని ఆకాంక్షించారు. మహా శివరాత్రి మనం భగవంతుని సేవలో ఉండి, సత్కార్యాల్లో నిమగ్నమై ఉండటానికి చక్కని అవకాశం అన్నారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రముఖ వ్యాపారవేత్త వంగాల కిరణ్ కుమార్ గౌడ్‌ని బొమ్మగొనీ పాండు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యనిర్వాహకుడు బొమ్మగోని సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివలింగానికి అభిషేకాలు చేశారన్నారు.రాత్రి శివ పార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మగోని పాండు, బొమ్మగోని ఆంజనేయులు, బొమ్మగోని రామచంద్రం, బొమ్మగోని శంకరయ్య,మాజీ సర్పంచ్ నడింపల్లి యాదగిరి, కక్కిరేణి నవీన్, జేల్లల సత్యం, జేల్లల నరసింహ, ఎర్రమాధ శోభన్ బాబు, బొమ్మగోని అనిల్, బోయపల్లి రవి నాయనంపల్లి శ్రీనివాస్, నాయనంపల్లి యాదయ్య పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్‌కు ధన్యవాదములు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు



చండూరు, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం నందు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలలో భాగంగా ఈనెల 23 ఆదివారం చండూరు మున్సిపాలిటీ ప్రజలలో 400 మంది పైచిలుకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 110 మందిని కంటి ఆపరేషన్‌లకు పంపించారు. వారు మంగళవారం బుధవారం రోజులలో కంటి ఆపరేషన్‌లను చేయించు కుని తిరిగి చండూరుకు చేరుకున్నారు. వారందరూ మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన శంకరా కంటి ఆసుపత్రి నందు కంటి ఆపరేషన్ చేయించుకున్నామని, మమ్మల్ని చాలా బాగా చూసుకున్నారని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చండూరు నుండి తీసుకెళ్లి అక్కడ ఆపరేషన్ చేయించడమే కాకుండా భోజన వసతులు కల్పించి, మందులు, కండ్లజోళ్ళు ఇచ్చి పంపించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి సంతోషానికి కారణమైన సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీకి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఋణపడి ఉంటామని తెలియజేస్తూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని వచ్చిన వారికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బూతరాజు దశరథలు పండ్లు, జ్యూసులను అందించారు. వీరు మాట్లాడుతూ నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు ఉచితకంటి వైద్య శిబిరాలను ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తుందని, త్వరలోనే చండూరులో మరొక ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. వీరు ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ విజయ్, కారింగు వేణు, కారింగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం..




నూతనకల్, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తి చేయుటకు అన్ని ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు వారు తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు భద్రత ఏర్పట్ల కొరకు పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి చేరుకున్నట్లు వారు తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్న ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 41 మంది కాగా పురుషులు 32 మంది, స్త్రీలు 9 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు.